**మైకులో** లయన్స్ క్లబ్బు వారి ప్రకటన వినపడుతూంది. మంగి ఆలోచనలో పడింది. చేతిలో భోజనం ఉన్న పత్తు టిఫిన్‌తో నడిచి పోతూంది.

"మహాజనులారా! రేపటి నుంచి తాలూకా జూనియర్ కాలేజిలో లయన్స్ క్లబ్బు వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర చికిత్సా కేంద్రం ప్రారంభమవుతుంది. చూపు లేని వారికి అవసరమైతే ఆపరేషన్లు కూడా జరుగుతాయి. ఉచితంగా వెంట వచ్చేవారిక్కూడా పది రోజుల పాటు భోజనం పెట్టటం జరుగుతుంది. అవసరమైన వారికి కళ్ళ జోడు కూడా ఉచితంగా ఇస్తారు. ఈ అవకాశాన్ని వాడుకుని లాభం పొందుతారనీ, లయన్స్ క్లబ్బు వారి సేవల్ని స్వీకరిస్తారనీ ఆశిస్తున్నాం."

తమ్ముడు రాజీకి ఏడేళ్ళు. వైకుంఠ పురం వేంకటేశ్వరస్వామి గుడి ముందు అడుక్కుంటూ కూర్చుంటాడు. పుట్టు గుడ్డి. పక్కగా ఏవో నీడలు కదులుతున్నట్టు చెబుతాడే తప్ప, ఎదుర్లో ఏం

రంగడు అలిసిపోయి ఒక దరిని పడిపోతాడు. ఒక్కొక్క రోజు ఒళ్ళు హూనమై ఇంటికి చేరతాడు. శరీరమంతా నొప్పులతో రోదిస్తూ మూలుగుతాడు.

కుదిరిన బేరాన్ని వదిలించుకుని మంగి రంగడి పక్కలోకి చేరుతుంది. వాడు మూలుగుతుంటే కాళ్ళూ చేతులూ పట్టి తనకు తెలిసిన రీతిలో శుశ్రూష చేస్తుంది.

"ఎంత సంపాదించావు?" 'ఏమిటి?' 'ఎవరు?' ఇత్యాదిగా వాడు ఆరా తీసి, కోపం వస్తే మంగిని బాదేవాడు. శాంతంగా ఉంటే వెకిలి ప్రేమను ఒలకబోసి చేతుల్లోకి తీసుకునే వాడు.

చీకటి వెలుగులతో పని లేని రాజీ ఈ చీకటి జీవితాల్లోని భయంకరత్వానికి దూరంగా గాఢ నిద్రలో ఉండి పోయేవాడు. ఎప్పుడైనా మెలుకువ వస్తే అక్క ఏడుపో, నవ్వో వినిపించేది. అయినా రాజీకి అదేం మనసుకు పట్టేది కాదు. మరలా మెల్లగా మగత నిద్రలోకి జారుకునే వాడు.

తెల్లవారిందని అక్క లేపడంతో రాజీకి మెలుకువ వస్తూ అతనికి భోజనం తెచ్చేది. ఆ భోజనం తను వండింది మాత్రం కాదు. ప్లేటు భోజనం హోటల్లో కొనుక్కుంది. రాజీకి భోజనం తృప్తిగానే ఉండేది.

డబ్బు లెక్కువగా వచ్చిన మరుసటి రోజు అక్క తన కోసం మాంసం కూరకూడా కొని తెచ్చేది.

రాజీకి అక్కంటే ఒక విధమైన అభిమానమే. ఆమెకు ఎక్కువ డబ్బులు ముట్టజెప్పి, తన సంతోషాన్ని వ్యక్తం చేసినప్పుడు, ఆమె ఆప్యాయంగా తలనిమురుతుంటే అమితమైన ఆనందాన్ని మనసులో పొందేవాడు. రంగడితో ఆమెకున్న సంబంధమే అప్పుడప్పుడు రాజీకి మనసులో బాధనిపించేది. కానీ తాము తల దాచుకునేది రంగడి గుడిసెని తెలిశాక, అక్కకు ఏదీ చెప్పలేని ఒక అశక్తత రాజీ ఆలోచనలో చోటు చేసుకునేది. ఫలితంగా అక్క, రంగడి జీవితాలతో రాజీ పడేవాడు.

రంగడు రాజీ నెప్పుడూ ప్రేమగా పిలిచేవాడు కాదు. అయితే తన అవసరం తీర్చుకునే మంగికి పెట్టుబడి వస్తువుగా మాత్రమే చూసేవాడు.

# కళ్ళు

## బొల్లిముంత నాగేశ్వరరావు

కనిపించిందంటాడు. ఎవరికి చూపించాలన్నా ఎంత ఖర్చవుతుందో నని తనింత వరకు ఆ ప్రయత్నం చెయ్యలేదు.

తల్లి వాడిని కని చనిపోయింది. తెనాలి పట్టణంలో వైకుంఠపురం వెళ్ళే దారిలో రెండు కాల్వల మీద తమకో గుడిసె ఉంది. అదీ తమది కాదు. రంగడిది. వాడు జేబులు కొడుతూ, రకరకాల పనులు చేస్తూ సాయంత్రానికి గుడిసెకు చేరతాడు. తన వ్యవహారం సజావుగా సాగిపోతే తన చేతుల్లో రెండు రూపాయలు పెడతాడు. లేకుంటే తన దగ్గరే వడేసి లాక్కుపోతాడు. మరలా సినిమా హాళ్ళ దగ్గరా, బస్‌స్టాండ్ ల్లోనూ తన వ్యవహారం మొదలెడతాడు. పదకొండు గంటలకి ప్రభుత్వ సారాయి షాపులో, ప్లేటు మిలటరీ హోటల్లో కొట్టిన జేబుల్ని దులుపుకుని, కారా కిళ్ళీ ఒకటి నోట్లో వేసుకుని, బీడీ పొగ వదులుతూ గుడిసెకి చేరతాడు.

ఆ సమయానికి గుడిసెలో గువ్వలా పడుకుని రాజీ నిద్ర పోతుంటాడు. మంగి ఏ రిక్షా మనిషితోనో బేరం కుదుర్చుకుని గుసగుసలు పోతుంటుంది!

వచ్చేది. ఎలా తెల్లవారిందో అతనికి తెలిసేది కాదు! జనం మాట్లాడుకుంటూ పోవటం, కార్లు, బస్సుల శబ్దాలు అధికం కావడం చెవులతో గమనించాక అక్క చెప్పిన తెల్ల వారడంలో అతనికి అర్థం దొరికేది.

అక్క చేతిలో వేసిన ఏదో పొడితో పళ్ళు తోముకుని, ఏదో పుల్లను రెండుగా చీల్చిన బద్దతో నాలుక గీసుకుని, అక్క పెట్టిన నీటితో స్నానం చేసి, అక్క ఇచ్చిన బట్టలు తొడుక్కుని అక్క చేయి పట్టుకుని గుడి దగ్గరకు చేరేవాడు.

అక్కడున్న ఏదో కాకా హోటల్లో అతనికి రెండు ఇడ్లీలో, ఒక అట్టో ఇప్పబడేది. వేడి టీ తాగేవాడు. దానితో అతని దిన చర్య ప్రారంభమయ్యేది. గుడి గేటు ముందు కూర్చునే వాడు. 'అయ్యా. అమ్మా! గుడ్డోణ్ణి పది పైసలు ధర్మం చెయ్యండి".

విరామం లేకుండ ఎప్పుడూ వాగుతుండేవాడు.

ఎక్కువ మంది ధర్మం చేస్తుండే వాళ్ళు.

పన్నెండు గంటల కల్లా మంగి వచ్చేది. వస్తూ

వాడి సంపాదన నుంచే మంగి నుండి తనకు అప్పుడప్పుడు ముడుతుందనే భావం మనసులో ఉన్నా ఎందుకనో అతని మనసు రాజీని అభిమానించలేక పోయేది!

• • • •

రాజీ భోజనం చేస్తున్నాడు. అతని ముఖం వంక చూస్తూ మంగి కూర్చుండి పోయింది. వాడు తనకు తమ్ముడు. తనకు కళ్ళున్నయ్. వాడికి మాత్రం లేవు. తనీ ప్రపంచాన్నంతా చూడగలదు. తన తమ్ముడు చూడలేడు. రంగుల ప్రపంచం తనకు తెలుసు. తమ్ముడికి తెలీదు.

భోజనం చేస్తూ రాజీ కళ్ళు విచిత్రంగా ఆర్పుతుంటే ఆ రోజు మంగి హృదయంలో ఆమెకే తెలిని ఆత్మాభిమానం తాలూకూ ఒక విచిత్రమైన అనుభూతి పొంగి మనిషి కదిలి పోయింది.

ఈడి వెట్టగయినా అడ చేర్పాల్సిందే— మనసులో దృఢంగా నిర్ణయించుకుంది.

తన లాగా పిడూ పొడిచే సూరీడుని, పచ్చని చెట్లని, పైనున్న ఆకాశాన్నీ, రాత్రుళ్ళు వెలిగే

రంగు రంగుల కరెంటు బల్బుల్ని, వాటి కింద తిరిగే రకరకాల మనుష్యుల్ని, వారి అందాల్ని, సినిమాల్ని అన్నీ తన తమ్ముడు చూడాలి. మంగి మనసులో అనుకుంది.

తనా శ కావి. ఆరేటంటారో. కళ్ళిడి కొత్తవ్వో, రావో? మరలా మంగి నీరస పడిపోయింది.

ఈడి బతుకంతా గుడ్డోడై తే. నాను సచ్చినాక ఈడేటవుతాడో? మంగి హృదయం విలవిల్లాడింది. ఆమె కన్నుల్లోకి అప్పుడు అప్రయత్నంగా నీటు కమ్మాయి. కళ్ళు తుడుచుకుని తమ్ముడి పరసకు చేరింది. తల నిమురటం మొదలేసింది. అక్క ఆ సమయంలో అలా ఎందుకు చేస్తుందో అర్థంకాని రాజీ—

"ఏం టక్కా?" తినేవాడు ఆగిపోయి అడిగాడు.

"మరేటి లేదురా, తమ్ముడా! నిన్ను రేపు ఆసుపత్రిలో సేర్పుతాను." మంగి గొంతులో వాత్సల్య జీరలు తొంగి చూశాయి.

"ఎందుకే?"

"నీకు కళ్ళు వత్తయ్యేమో సూద్దంరా. పుట్టు గుడ్డోళ్ళకుక్కూడా కళ్ళు తెప్పించే గొప్ప డాక్టరు వస్తన్నాడంట."

"అయితే నాకూ వస్తయ్యా!" రాజీ అన్నాడు. కానీ, రాజీ మనసులో ఏ విధమైన ఆనందమూ లేదు. తను వెలుగు ప్రపంచంలో ఏం పోగొట్టుకున్నాడో తనకే తెలియని పరిస్థితి. కళ్ళు అనే కొత్తని తన శరీరంలోకి వస్తే తనే రంగుల్ని ఎలా చూడగలడో, ఏ ప్రపంచం తనకు కొత్తగా సాక్షాత్కరిస్తుందో రాజీ వూహించ లేదు.

అందుకే అతని ముఖంలో అక్క మాటల్ని విన్నాక ఏ విధమైన అనుభూతి కనిపించ లేదు.

రాజీ ముందున్న తిండిని తినడంలో మరలా నిమగ్నమయ్యాడు.

తెనాలి తాలూకా జూనియర్ కాలేజీ. విశాలమైన ప్రాంగిణంలో కట్టబడిన గదులు. ఎంతమంది రోగులు వచ్చినా సరిపోయేంత సదుపాయం. లయన్స్ క్లబ్బు వారు తమ బానర్‌ను గేటు ముందుంచారు. మైకులో తమ వలంటీర్లకు సూచన లిస్తున్నారు. వస్తున్న రోగు లందరినీ వరసగా రిసీవు చేసుకుని వాళ్ళకు గదులు చూపిస్తున్నారు.

తరవాత వారిని తీసుకుపోయి డాక్టర్లకు చూపిస్తున్నారు. డాక్టర్లు కార్లలో వస్తున్నారు. అందరి హృదయాల్లోనూ ఏదో మానవత స్పందిస్తున్న అనుభూతి.

పాఠశాల వో పవిత్రమైన స్థలం. ఎందరివో చిన్నారి మనసులు తమ విజ్ఞాన నేత్రాల్ని తెరుచుకుని ప్రపంచం నలుమూలలా పరుచుకుంటాయి.

ఇప్పుడు ఎందరివో అభాగ్యుల చీకటి నేత్రాలు తెరిచే ప్రయత్నం జరుగుతూంది.

ఒక్కొక్క స్థలానికి ఒక్కొక్క విలువ.

దానికి ఎదురులో పెద్ద తపాలా ఆఫీసుంది. ఎందరి మనసుల్లోని వూహలనో సుదూరాలకు మోసుకుని పోయి వారి ఆత్మీయులకు రహస్యంగా అందిస్తుంది. ఆ వూహలు ప్రేమ, కరుణ, సానుభూతి, సంక్షేమం, చావు ఏవైనా దానికి నిమిత్తం లేదు.



తన బాధ్యత తను నెరవేరుస్తుంది.

దానికి దూరంగా ఒక క్లబ్బు ఉంది.

డబ్బు ఉన్న వాడికే అందులోకి ప్రవేశం. అట్ట ముక్కల మాయాజాలంతో ఒకరి ధనం మరొకరు కాజేయాలని తపనపడి పోతుంటారు. ఒకరి వంక ఒకరు అనుమానంగా, ఆశ్చర్యంగా చూసుకుంటారు. ఈ దేశ నిర్మాణ కార్యక్రమాల్లో వారు చిన్నమెత్తు పని చెయ్యరు. అయిన వారి పని సజావుగా సాగిపోతుంది.

ఏ స్థలం పని ఎలా సాగిపోయినా తాలూకా జూనియర్ కాలేజీ తన పనిని ఆ సమయంలో చిత్త శుద్ధితో సాగిస్తూంది!

మంగి తన తమ్ముడ్ని తీసుకుని ఆ కాలేజీ ఆవరణలోకి బెరుకు బెరుకుగా అడుగు పెట్టింది.

ఆమె నో వలంటీరు రిసీవ్ చేసుకుని డాక్టరు దగ్గరకు తీసుకుపోతాడు. అక్కడ చాలా మంది రోగులున్నారు. అందులో ఈ దేశంలోని వెలుగు విచిత్రాల్ని చూసి చీకటిలోకి జారిపోయిన ముసలి వాళ్ళే ఎక్కువ మం దున్నారు. కొందరు నడివయస్కులు. పిల్లలు తక్కువ!

మంగి రాజీని ముందు పెట్టుకుని వరుసలో నిలబడింది.


ముగ్గురు డాక్టర్లు ఒక బృందంగా చేరి రోగులను పరీక్షిస్తున్నారు. ఆపరేషన్ అవసరమైన కేసులకు ఎడ్మిషన్ వ్రాసి యిస్తున్నారు. వారిని తీసుకుపోయి వలంటీర్లు వసతి చూపిస్తున్నారు.

రాజీ వంతు వచ్చింది.

డాక్టర్లు పరీక్షించారు.

అందులో సీనియర్ డాక్టర్ తన సహచరులకు వివరించాడు.

"... కంజెనిటల్ కాటరాక్ట్స్ ... తల్లిగర్భంలోనే ఏర్పడతయ్! అదృష్టం కొద్దీ అవింకా డామేజి కాలేదు. ఆపరేషన్ చేసేస్తే తనకి తప్పకుండా చూపు వస్తుంది."



"పుట్టు గుడ్డికి చూపు!" సహచరుడైన మరో డాక్టర్ తన ఆశ్చర్యాన్ని ప్రకటించాడు.

"అవును... ఇలాంటి కేసులు ఐదు వరకూ ఆపరేట్‌చేసి చూపు తెప్పించటం జరిగింది." సీనియర్ డాక్టర్ ఉత్సాహంగా, గర్వంగా మిగతా వారి వంక చూశాడు. వారు కూడా తమ ఆసక్తిని కనపరిచారు.

డాక్టరు నోటి నుండి ఆ విషయం విన్నాక మంగి ఉత్సాహం గుప్పెడంత గుండెల్లో కొండంతగా పెరిగిపోయింది. అక్కడున్న ముగ్గురు డాక్టర్లకూ చేతులు జోడించి ...

"బాబయ్యా ... మీరు దరమాత్ములు ... నా తమ్ముడికి సూపు తెప్పించే దేవుళ్ళు ..." అంది. అంతకంటే డాక్టర్లకు తన హృదయంలోని ఆనందం తెలిపేందుకు ఆమెకు మాటలు దొరకలేదు!

రాజీకి స్పెషల్ అడ్మిషన్ ఇవ్వబడింది.

• • • •

డాక్టర్ల అందించిన సేవలకూ, వలంటీర్ల విరామంలేకుండా రాత్రింబవళ్ళు చేసిన శ్రమకూ నాలుగు వందలకు పైగా జరిగిన ఆపరేషన్లకూ— ఆ రోజు చిన్న సైజు వీడ్కోలు సభ లాంటిది జరిగింది. దానికి పత్రికా విలేఖర్లూ, ఫోటోగ్రాఫర్లూ ఆహ్వానించబడ్డారు. రోగులందరూ ఇళ్ళకు పంపబడినా రాజీని, అతని అక్కనూ మాత్రం ఉంచారు.

పుట్టు గ్రుడ్డికి చూపు అనే విషయాన్ని పత్రికా విలేఖర్లకూ, ఫోటోగ్రాఫర్లకూ డాక్టరు గారు వివరించాడు.

రాజీని అందరూ ఆసక్తిగా ప్రశ్నించటం మొదలెట్టారు. ఒక పత్రికా విలేఖరి రాజీ దగ్గరకుచేరి,

"చూడు, బాబూ! నీ కసలు మొదట్లో ఏం కనపడేది కాదా?" ప్రశ్నించాడు.

రాజీ ఆయన వంక చూసి చేతులు జోడించి—

"నాకేం కనపడేది కాదండి. అంతా సీకటిగా ఉండేది.' సమాధానం ఇచ్చాడు.

"ఇప్పుడు నీ కెలా అనిపిస్తుంది?"

"నాకేంటి సెప్పాలో తెలవటం లేదు. అంతా తెల్లంగ ఉండే ఎలుతురు. ఆ తెల్లంగ ఉండే ఎలుతురులో అంతా తెల్లంగ ఉండే మడుసులు. మొదట్లో అంతా తెల్లంగ ఉండా ఇప్పుడు రంగులు కూడా కనిపిస్తుండాయి." రాజీ ముఖంలో వేయి కాంతులు కనిపించాయి.

ఈ దేశంలో చూపు ఉన్న వాళ్ళంతా చూస్తూ తెలుసుకుంటారు. కానీ ఈ కుర్రవాడు చాలా విషయాలు కళ్ళు తెరవకుండానే తెలుసుకున్నాడు. విన్నాడు. వాటన్నింటినీ ఒక్కసారిగా చూస్తున్నాడు. ఈ అనుభూతి విచిత్రమయ్యింది—ఆయన మనసులో అనుకున్నాడు.

తర్వాత ఆయన మరో ప్రశ్న వేశాడు.

"నీ ఇదివరలో ఏం చేస్తుండే వాడివి?"

"వైకుంఠపురంకాడ అడుక్కునే వాడివి, బాబుగోరూ, నా కిప్పు డదంతా మూడాలనిపిస్తుండాది.'

అతని కోరికకు ఆయన నవ్వుకున్నాడు. తర్వాత ఆయన మనసులో ఒక విధంగా బాధపడ్డాడు.

"ఈ వ్యవస్థలో ఇతనికి కళ్ళు ఇవ్వటం తేలికే ... కానీ ఇక ముందు కడుపు నిండటం కష్టమవుతుందేమో!"

తర్వాత ఆయన రాజీని మరికొన్ని ప్రశ్నలడిగాడు. అలాగే తక్కిన పేపర్ల విలేఖరులూ కూడా తమకు కావాల్సిన సమాచారం మేరకు అడిగి తెలుసుకున్నారు.

ఫోటోగ్రాఫర్లు అక్కనూ, తమ్ముడినీ, ఆపరేషన్ చేసిన డాక్టరు గారినీ ఫోటోలు తీసుకున్నారు.

మరుదినం ఆ విషయాన్ని పత్రికలన్నీ ప్రచురించాయి. పుట్టు గ్రుడ్డికి చూపు అనే విషయాన్ని చదివాక చాలా మంది ఆశ్చర్యపోయారు.

"మన డాక్టర్లూ గొప్పవాళ్ళే!" చదివిన వారిలో చాలా మంది అనుకున్నారు.

• • • •

మంగి తమ్ముడికి తెనాలి పట్నం మొత్తం చూపించింది. రాజీ అన్నింటినీ ఆశ్చర్యంగా, ఆసక్తిగా తిలకించాడు. ఒక కొత్త ప్రపంచంలో తేలిపోతున్నట్లు అతడు అనుభూతి చెందాడు.

పట్నం వీధులూ, అందులో తిరిగే రకరకాల మనుష్యులూ, వివిధ రకాల షాపులూ, హోటళ్ళూ ఎత్తైన భవనాలు, రైల్వే జంక్షనూ, బస్‌స్టేషనూ, పోవర్ట్రిక్షా—అన్నీ అతనికి ఆశ్చర్యాన్ని కలిగించాయి.

తను విశ్వం గడిపిన వైకుంఠపురం అతనికి వింత అనుభూతిని సంతరించింది.

అన్నీ చూశాక రాజీ మనసులో ఒక విధమైన ఆవేదనకు గురి అయ్యాడు.

ఎత్తైన భవనాల ముందు తనుండే గుడిసె అతనికి బాధాకరంగా తోచింది. తాము గడిపే ఆకలి బ్రతుకు ఆవేదన్ను కలిగించింది. అయినా అతని కది తను పొందిన వెలుగు సంపద ముందు పెద్ద కష్టంగా తోచలేదు. కళ్ళ ముందు విచ్చుకున్న వింత ప్రపంచాన్ని చూస్తూ అతడు కొంతకాలం ఆకలిని మర్చిపోయేడు.

• • • •

బయట సన్నగా చినుకులు పడుతున్నాయి. మంగికి ఆ రోజే బేరం తగల్లేదు. ఉదయం తిన్న రొట్టె అరిగిపోయింది.

రాజీ కళ్ళు మూసుకున్నాడు కానీ, నిద్ర పట్టటం లేదు.

రంగడేమైనా తెస్తాడేమోనని మంగి ఎదురు చూస్తోంది. రాజీ అటూ ఇటూ పొర్లుతున్నాడు. ఇదివరకటిలా తనకు ఎవరూ ధర్మం చెయ్యటం లేదు.

వైకుంఠపురంలో తనుండే చోటును మరో గుడ్డివాడు ఆక్రమించాడు. అతనిది నడివయస్సు.

తన అక్క మనసు క్రమంగా మారిపోతున్నట్టు రాజీ గమనించాడు. ఇదివరకటిలా ఆప్యాయంగా పలకరించటం లేదు. తనకు చూపు రావటం ఒక పొరపాటు చర్యగా మనసులో తలుస్తున్నట్టు రాజీ కేక మనసు అనుమాన పడింది.

అవును మరి!

తనకు కళ్ళున్నప్పుడు కంటే కళ్ళు లేని రోజుల్లోనే తిండి రెండు పూటలా తినటం జరిగింది. ఒక పూట టిఫినూ, రెండు సార్లు టీ నీళ్ళు తాగిన పరిస్థితి!

ఇప్పటి సంగతి వేరు. ఒక పూట తింటే రెండో పూట పస్తుండటం జరుగుతుంది.

రంగడు తన వంక అసహ్యంగా చూస్తున్నాడు.

రాజీకి అంతా అయోమయం మయింది. వెలుతురున్న కళ్ళ ముందు భయంకరమైన పరిస్థితుల చీకటి!

రాజీకి కళ్ళ వెంట నీళ్ళు కారాయి.

బయట రంగ డొస్తున్న చప్పుడు.

రాజీ నిద్ర పోతున్నట్టు కదలిక లేకుండా ఉండిపోయాడు.

రంగడి ముందు తనకు అలా ఉండటమే ఇష్టం. అప్పుడు తనను గురించి పెద్దగా పట్టించుకోడు. వాడి చూపుల్ని తను భరించలేడు!

బజారు ట్యూబ్ లైటు వెలుతురు గుడిసె చుట్టూ పరుచుకు ఉంది. గుడిసెలో మాత్రం చీకటి జీవితాలు!

రంగడు గుడిసెలోకి వచ్చాడు.

"ఏదైనా బేరం?' వస్తూనే అడిగాడు.

"లేదు నీ పని" మంగి ఆసక్తిగా అడిగింది.

"ఆపే నీ యమ్మ. నీకూ తగ్గట్లేదున్నమాట. అయితే ఇయ్యాల కడుపులోకి కాసింత టీ కూడా పోదన్నమాట." రంగడు మంగి దరినే చతికిల పడ్డాడు. తరవాత నిద్ర పోతున్న రాజీ వంకచూశాడు.

"ఈడు నిద్ర పోతున్నాడా? మెల్లిగా అడిగాడు.

"ఆ పోతుండు' ఏం టన్నట్టు మంగి రంగడి వంక చూపింది.

"కొంపకు తిప్పలు తేటమంటే ఇదేగందే. ఆప లాడికి కళ్ళెందుకు చెప్పు. నీయమ్మ మనమేటన్నా ఉండాళ్ళమంటే. గుడిసెలో గంజి తాగే నాయాళ్ళం మనకు కళ్ళేంటే! '

"అదేంటేవ్ కళ్ళుంటే ఏంటంటా."

"ఏంటుంటే?. అడు రోజా పది రూపాయల కాడికి తెచ్చేవోడు. నీ బేరవ్వా, నా పనీ సాగకపోయినా కడుపు కింత పప్పుచారుకూడు సాంబిరెడ్డిగారి ప్లేటు భోజనం హోటల్నోంది పడిపోయేది."

"ఏం పెత్తం కళ్ళు రాటం మాట లేందిరా. పెద్దయ్యాక ఆడే ఏదో సేసుకు బతుకుతాడు.

"ఆ బతుకుతాడు. ఏందే బతికేది నా మాటినుకోవే ఒక పని సేసేద్దాం.."

"ఏంటి? '

"ఆడికళ్ళు తీసేద్దాం. మళ్ళా గుడ్డోడ్ని సేసేద్దాం ఆడిపోట్లో ఆడ్ని మళ్ళీఎక్కేద్దాం. ఆడు బతికుండంత వరకీ మనిద్దరంకూడా అయిగా బతికి పోతం. బతక లేక మంచోళ్ళంతా కావాలని గుడ్డోళ్ళవుతుండరే. నీ యమ్మ. ఆడ్ని. గుడ్డోడ్ని మంచోడ్ని సేసి మనం ఉండ బతుకును పోగొట్టుకుంటివి. '

"అరి నీ జిమ్మడ. జేబులు కొట్టే నచ్చివోడు! ఆడు నా తమ్ముడురా!" మంగి ఆవేశంగా అంది.

"ఏందేయ్! నీ బేరం కంటే నాది మంచిదే. అడ్డమైనోడ్ని మీా దెక్కించుకునే నువ్వటే నన్నవేది" రంగడు మంగిని వంగ దీసి రెండు గుద్దులు వేశాడు.

తమ్ముడు ఎక్కడ లేస్తాడో అని మంగి బిగ్గరగా ఏడవలేదు. తిరిగి రంగడి మీాద కలబడ లేదు. అతని దెబ్బల్ని మౌనంగా భరించింది. ఆమె మౌనాన్ని అనరాగా తీసుకుని, రంగడు చెప్పటం మొదలేశాడు.

"ఆలోసించుకో! నేను చెప్పింది జరిగితే ఆడూ, మనవ్వా బతికి పోతరు. దేవుడి గుడి దగ్గరి గుడ్డోడ్నెవ్వుడూ సెడిపోడు. ఆడు బతకటమే కాకుండా ఆరుగురిని బతికిస్తడు. సిన్న సైజ గుమస్తా ఉద్యోగం లాంటిది." రంగడు చెప్పుకుపోతున్నాడు. మంగి శ్రద్ధగా వినటం మొదలెట్టింది.

"నువ్వు సరే అను. రేపొద్ది గుడ్డోడ్ని సేసే యవ్వారం ఆలోసిస్తమ."

రంగడి భయంకరమైన మాటలకు ఈ సారి మంగి గట్టిగా ఎదురు తిరగ లేదు.

'వద్దురా. వద్దు' అని మాత్రమే అనగలిగింది.

రాజీకి వయసును మించిన సహనమూ, తెలివి తేటలూ ఉన్నాయి. తనకు రేపు జరగబోయే దారుణాన్ని వూహించుకున్నాడు. మరలా గుడ్డి తనం వస్తే తనేం పోగొట్టుకుంటాడో అతనికి ఒక్కసారి మనసులో మెదిలింది. తన దీర్ఘకాలికమైన రాత్రికి ఇప్పుడే అరుణోదయమయ్యింది. మరలా తనను శాశ్వతమైన చీకటిలోకి నెట్టి, తన వంవ లాభ పడాలని చూస్తున్నారు.

అక్క రంగడి ఆలోచనలకు రేపు పూర్తిగా లొంగిపోతుంది. రాజీకి వాతావరణం చలిగా ఉన్నా చెమటలు పట్టాయి.

బయట చినుకులు వెలిశాయి.

రంగడు మంగిని తీసుకుని గుడిసె బయటకు పోయాడు. రాజీ కళ్ళు తెరిచి చూశాడు. బయట తెల్లని ట్యూబ్ లైటు వెలుతురు. తనకు ఎదురులో ఉన్న రోడ్డు మీాద వివిధ రకాలైన వాహనాలు. మనుష్యుల సంచారం.

రేపు గడిస్తే ఎల్లుండికి తన కివేమీ కనపడవు. అంతా చీకటి. మరలా తడుము కుంటూ తిరగాలి. వైకుంఠపురంలో పగలంతా చీకటి కమ్మిన కళ్ళతో కూర్చుని, 'ధర్మం' అంటూ అరవాలి.

మరలా గుడ్డోడ్ని బాబూ అంటూ చెప్పాలి.

రాజీకి శరీరం కంపించింది.

వెంటనే లేచాడు. అతని మనసులోకి ఏదో ఆలోచన వచ్చింది!

• • • •

రంగడు మరలా మంగితో గుడిసె లోకి వచ్చేసరికి రాజీ కనపడ లేదు. వాళ్ళిద్దరూ బయటికి వచ్చారు. రాజీ కోసం ఆ చుట్టూ వెదికారు. రాజీ కనిపించ లేదు. బడ్డి దగ్గరకు వచ్చారు. రాజీ కనపడలేదు.

మంగి 'రాజీ' అంటూ బిగ్గరగా అరవటం మొదలెట్టింది. అయినా రాజీ ఎక్కడా తగల్లేదు. రంగడు, మంగి అన్ని చోటుల్లో పిచ్చిగా వెదికారు.

రాజీ కనపడలేదు.

రాజీ అప్పటికే విజయవాడ లారీలో చేరాడు. లారీ డ్రైవర్ వెంకటేశ్వర్లుతో తన వృత్తాంతాన్ని రాజీ చెప్పుకున్నప్పుడు—

"అరి నా కొడుకు! ఎంత పని సేసేవోడురా! పండులాంటి కుర్రాడివి. పాడై పోయేవోడివి. నా లారీకి బుడ్డో డొకడు కావాలి. నా ఎంట వచ్చెయ్. నేను బతికుండంత కాలం నీ వంటి మీాద కాదు రోయ్—నీ కంటి మీాద ఈగ వాలనీను.' అని ఎక్కించుకున్నాడు. లారీ నిండా అరటికాయలు.

కాకతాళీయంగా తను బండిని ఆపి కాకా హోటల్లో టీ తాగుతుండటం, సమయానికి రాజీ బెరుకు బెరుగ్గా వచ్చి తనకు విషయం వివరించటం మంచిదే అయ్యిందనుకున్నాడు. తన అవసరం కంటే ఒక మంచి కుర్రవాడి కళ్ళ చూపును కాపాడా నన్న తృప్తి అతని గుండెలో నిండిపోయింది.

లారీ తన వెలుతురు కళ్ళను తెరచుకుని నల్లని రోడ్డు మీాద వేగంగా దూసుకు పోతూంది. దాని వెలుతురు కళ్ళతో తన వెలుగు నిండిన కళ్ళను పోల్చుకుని రాజీ మురిసి పోయాడు.

లారీ రాజధాని వైపుగా దూసు కుపోతూంది

చీకటి కళ్ళతో అడుక్కోవటం కంటే, వెలుగు నిండిన కళ్ళతో చాకరీ చేసుకు బతకటమే మేలని రాజీ చిన్నారి మనసు పెద్దగా నిర్ణయం తీసుకుంది.

మరునాటి అరుణోదయం కోసం అతని చిన్నారి కళ్ళు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. *



## కూలిపని చేసిన

# మహారాజు

**1682లో** రష్యాలో సింహాసన మధిష్టించిన పీటర్ చక్రవర్తికి తన దేశాన్ని పారిశ్రామికీకరణ చేయాలనీ, పశ్చిమ దేశాలతో సమాన స్థాయికి గొనిపోవాలనీ ఆకాంక్ష ఉండేది. అందు కోసం తానే స్వయంగా పనివాడుగా చేరి పనులు నేర్చుకో దలిచాడు.

1697 లో తన నమ్మిన అనుచరుడైన పాట్రిక్ గోర్డన్ అనే సైన్యాధిపతికి రాజధానిలో పరిపాలనా బాధ్యతలు వప్పగించి తాను పశ్చిమ ఐరోపా సందర్శించ డానికి మారు వేషంతో వెళ్ళాడు.

హాలెండ్‌లోను, ఆల్‌స్టర్‌డామ్ నౌకాకేంద్రంలో కొన్ని వారాల పాటు పనిచేశాడు. తరవాత శార్‌డమ్ నౌకాకేంద్రంలో పీటర్ మిక్కైలోవ్ అనే మారు పేరుతో కూలికి వడ్రంగం పనిచేస్తూ, గుడిసెలో నివసించాడు. ఆ సమయంలోకూడా తన రాజధాని సెంట్ పీటర్స్ బర్గులోని తన మిత్రులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే వాడు.

ఇదే విధంగా 1698లో ఇంగ్లండు వెళ్ళి మూడు నెలల పాటు డెప్ట్‌ఫోర్డు నౌకా కేంద్రంలో పనివాడుగా చేరాడు. అక్కడి నావికుల తోను, నౌకా ఇంజనీర్లతోను సంబంధాలు పెట్టుకున్నాడు. ఆస్ట్రియా రాజధాని వియన్నా వెళ్ళి అక్కడి సైనిక వ్యవస్థను అధ్యయనం చేశాడు.

తన దేశం తిరిగి వెళ్ళిన పిదప రష్యన్ సైన్యాన్ని జర్మన్ పద్ధతిలో పునర్వ్యవస్థీకరించాడు. మనోక చిత్రమేమిటంటే సైన్యంలో ఒక సాధారణ సైనికుడుగా ప్రవేశించి క్రమంగా కిందినుండి పైకి ఒక్కొక్క పదవినే నిర్వహించాడు. అలాగే దేశంలోని యువక ఖాస్వాములనుకూడా చేయవలసినదిగా ఆదేశించాడు.

తన స్వీయ అనుభవాలతో అతడు రష్యాలో నౌకా నిర్మాణ కేంద్రాలను, ఖనిజ ఉత్పత్తి కేంద్రాలను స్థాపింప చేశాడు. పురుషులు జుట్టూ గడ్డాలూ పెంచుకోవడాన్ని, స్త్రీలు నాలుగు గోడల నడుమ ఏకాంతంగా ఉండడాన్ని నిరసించాడు.

- ప్రనీల్